RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి 01 సంచిక 18 సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ 24 సెప్టెంబర్ 2026 - 01 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల 5-00

**పల్లె పండుగ-3 కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు మండలం రామాపురం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆత్మీయ స్వాగతం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



# పదవి శ్రీమతిది...

# పెత్తనం మాత్రం శ్రీవారిది

- శ్రీవారికి చెందిన సామాజిక వర్గానికి పెద్దపీట
- సొంత సామాజిక వర్గంతో కలసి సూళ్లూరుపేట పట్టణం మరియు
- నియోజకవర్గంలో దందాలు దండకాలు
- సెటిల్మెంట్లు చేస్తున్న శ్రీవారు
- అధికార తెలుగుదేశం పార్టీకి శ్రీవారి లీలలు వల్ల తీవ్రమైన నష్టం
- రేషన్ బియ్యం, గ్రావెల్ మట్టి మాఫియా ముఠాలతో శ్రీవారికి లింకులు
- సూళ్లూరుపేట నియోజకవర్గంలో సర్వం దోచేస్తున్న శ్రీవారు
- రిజర్వేషన్ నియోజకవర్గంలో “ఆయన” పెత్తనం
- సూళ్లూరుపేట లో సర్వం ఆయన కనుసన్నల్లోనే
- ప్రజాప్రతినిది మాట కంటే ఆయన మాటకే విలువ ఎక్కువ
- అంటూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం
- ఇదండీ సూళ్లూరుపేట నియోజకవర్గంలో సంగతి




సూళ్లూరుపేట నియోజకవర్గంలో 33,000 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారు ప్రజలు. గత ఎమ్మెల్యే 66000 వేల ఓట్ల మెజార్టీతో గెలిస్తే,66000 ఓట్లను క్రాస్ చేసి,33,000 ఓట్లు మెజార్టీ సాధించారు ప్రస్తుత ఎమ్మెల్యే. కార్యకర్తలు రెక్కలు కష్టం ఓ ఎత్తు, ప్రస్తుత ఎమ్మెల్యే తండ్రి రెక్కల కష్టం మరో ఎత్తు, ముఖ్యమంత్రి చంద్రబాబు చరిష్మా, మంత్రి నారా లోకేష్ పాదయాత్ర, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కష్టం ఇలా అందురు కలసి ప్రస్తుత ఎమ్మెల్యే ని గెలిపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే తండ్రికి నియోజకవర్గంలో మంచి ప్రఖ్యాతులు. తండ్రికి తగ్గ తనయలా దూసుకుపోతున్న ఎమ్మెల్యే కి అనుకోని విపత్తు వచ్చి పడింది పాపం. అన్ని సవ్యం గా జరిగిపోతున్న తరుణంలో ఎమ్మెల్యే చెడ్డపేరు మూటకట్టుకుంటుంది పాపం. పాపం పదవి మాత్రం ఎమ్మెల్యేది. పెత్తనం మాత్రం ఆమె శ్రీవారిది. అన్నింట్లో కలగజేసుకుంటూ ఎమ్మెల్యే కు గొప్పగా, గోప్యంగా చెడ్డపేరు తెస్తున్నారు శ్రీవారు. శ్రీవారి లీలలు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఒక్కొక్కిటిగా వెలుగులోకి వస్తున్నాయి. శ్రీవారు తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారిని పక్కన పెట్టుకుని మిగతా సామాజిక వర్గాలకు చెందిన వారిని అణగారిన వర్గానికి చెందిన వారిని అణగదొక్కుతూ ఆనందం పొందుతున్నారు అనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. సొంత సామాజిక వర్గానికి చెందిన వారితో కలిసి ముఠాగా ఏర్పడి సూళ్లూరుపేట పట్టణం మరియు సూళ్లూరుపేట నియోజకవర్గంలో దందాలు దండకాలు, సెటిల్మెంట్లు, చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. శ్రీవారి తీరు వల్ల ఎమ్మెల్యే కు అవినీతి మరకలు అంటుకుంటున్నాయి అన్నది తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు మరియు కార్యకర్తలు ఆవేదన. రేషన్ బియ్యం, గ్రావెల్, మట్టి మాఫియా ముఠాలతో సైతం శ్రీవారికి బలమైన సంబంధాలు ఉన్నాయి అన్నది ప్రతిపక్షాలు ఆరోపణ.అవినీతి పనులు చేసేది మాత్రం శ్రీవారు ఆ అవినీతి మరకలు మాత్రం అంటుకునేది పెద్దాయన కు(ఎమ్మెల్యే తండ్రికి),వివరాల్లోకి వెళ్తే.........



2

# గంజాయి మాయలో యువత భవిష్యత్ బలి

3

## పల్లె పండుగలో కావలి జనసందోహం..

**కావలి (మీతీర్పు):**
పల్లె పండుగ వేడుకలకు కావలి నియోజకవర్గం నుంచి తరలివచ్చిన జనసందోహం పల్లెపై ప్రజలకున్న మమకారాన్ని చాటింది. ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో మంగళవారం నిర్వహించిన ‘పల్లె పండుగ 3.0’ ప్రారంభోత్సవ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సభకు కావలి నియోజకవర్గం నుంచి కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కావలి నుంచి భారీగా తరలివచ్చిన కూటమి శ్రేణుల ఉత్సాహం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే డీవీ.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా బయలుదేరారు. తెల్లవారుజాము నుంచే బస్సులు, కార్లు, ఇతర వాహనాలతో రామాపురం వైపు పయనించిన కార్యకర్తలతో రహదారులు సందడిగా మారాయి. సభకు వెళ్లే ప్రజలకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భోజనం, చికెన్ బిర్యానీ, తాగునీటి బాటిళ్లను ఏర్పాటు చేశారు. కార్యకర్తలు, ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి ఏర్పాట్లు చేయడం పట్ల పలువురు కూటమి శ్రేణులు సంతృప్తి వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసిన ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసిన ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి

## కామిరెడ్డి నివాసానికి మాజీ మంత్రి కాకాణి

- వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి తనయుడు కామిరెడ్డి రాజేష్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి
- మాజీ మంత్రి కాకాణి వెంట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట (మీతీర్పు):**
మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు, కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో కలసి, వైస్సార్సీపీ అగ్రనేత, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి నివాసానికి విచ్చేశారు. వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి, తనయుడు యువనేత కామిరెడ్డి రాజేష్ రెడ్డిని పరామర్శించారు. యువనేత కామిరెడ్డి రాజేష్ రెడ్డి ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు నగరంలో విజయవంతం గా శాస్త్ర చికిత్స చేసుకున్న నేపథ్యంలో, నాయుడుపేట పట్టణంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి కాకాణి, యువనేత కామిరెడ్డి రాజేష్ రెడ్డిని పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, జాగ్రత్తగా ఉండాలని సూచించి, వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డికి ధైర్యం చెప్పారు. రాజన్న మేమెంత వున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చారు కాకాణి. మాజీ మంత్రి కాకాణి వెంట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, మాజీ జిల్లా ఎస్సీఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనట్రింగ్ కమిటీ సభ్యులు మావిళ్ళపాటి మహేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాపారెడ్డి చంద్ర రెడ్డి, ఇంకా ముని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# సూళ్ళూరుపేట పాఠశాలల్లో ఎస్సై జి.అజయ్ కుమార్ అవగాహన సదస్సు

## నేర రహిత సమాజంపై విద్యార్థులకు స్ఫూర్తిదాయక మార్గదర్శనం





**సూళ్లూరుపేట(మీతీర్పు):**
తిరుపతి జిల్లా సూళ్ళూరుపేటలోని స్థానిక జడ్పీ హైస్కూల్ మరియు కోటపోలూరు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎన్నికల పర్యవేక్షణ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూళ్ళూరుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ జి.అజయ్ కుమార్ అందించిన మార్గదర్శనం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పీ జి.చెంచుబాబు ఆధ్వర్యంలో, సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ నేరుగా పర్యవేక్షించగా, ఎస్సై జి.అజయ్ కుమార్ ఈ పర్యటనలో ముఖ్య పాత్ర పోషించారు. పాఠశాలలకు విచ్చేసిన సందర్భంగా ఎన్నికల ప్రక్రియ సుహీలంగా జరిగేలా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై, అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు.
విద్యార్థులు సమాజంలో నేరాల పట్ల మరియు సామాజిక బాధ్యతల పట్ల ఎంత అప్రమత్తంగా ఉండాలో వివరిస్తూ ఆయన అత్యంత ఆకట్టుకునే రీతిలో సందేశాన్ని అందించారు. వర్తమాన సమాజంలో ఎదురవుతున్న పలు సవాళ్లపై సమగ్రమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, బాలల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు.
నేటి డిజిటల్ యుగంలో తీవ్రరూపం దాల్చుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సులభ శైలిలో మార్గదర్శనం చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్ల ప్రాణాపాయం నుంచి ఎలా తప్పించుకోవచ్చో సూచించారు.
యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను స్పష్టంగా వివరిస్తూ, వాటికి దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఎస్సై అజయ్ కుమార్ విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ అందించిన హితబోధ, వారిలో నైతిక విలువలను మరియు చట్టంపై గౌరవాన్ని పెంచేలా ఎంతో ఆకట్టుకుంది. నేర రహిత సమాజ స్థాపనలో విద్యార్థుల పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు.

## వంగవీటి రాధాను మర్యాదపూర్వకంగా కలిసిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..

**విజయవాడ, సెప్టెంబర్ 27**



విజయవాడలోని తన కార్యాలయంలో ప్రముఖ నాయకులు వంగవీటి రాధాను బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ పూర్తిగా వ్యక్తిగత మర్యాదపూర్వకమైన అంశాలకే పరిమితమైంది. అత్యంత ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ సమావేశంలో ఇరువురు నేతలు పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుంటూ పలు సామాజిక విషయాలపై స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ, అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ప్రాంతంలో పేద ప్రజలకు, యువతకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను వంగవీటి రాధా కి వివరించారు. సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, యువత సంక్షేమానికి మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాల్సిన ఆవశ్యకతపై ఇరువురు చర్చించుకున్నారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండాలని, యువతకు ఆదర్శంగా నిలవాలని రాధా ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక కలయిక పట్ల పలువురు అఖండ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు జనసేన నాయకులు సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవి శ్రీమతిది... పెత్తనం మాత్రం శ్రీవారిది

**ఎడిటర్ (మీతీర్పు) :**
సూళ్లూరుపేట నియోజకవర్గం రిజర్వేషన్ నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో పెత్తనం అంతా రిజర్వేషన్ కు చెందిన నేతల చేతుల్లో ఉండేది. కానీ కాలం మారింది. నేతలు మారారు. వ్యవస్థలు మారాయి. కాలానికి అనుగుణంగా, పదవి మాత్రం శ్రీమతిది, పెత్తనం పబ్బం గడుపుకునేది మాత్రం శ్రీవారు.సూళ్లూరుపేట పట్టణం మరియు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి జరిగిన ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బలంగా కూడా వినిపిస్తోంది. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం దగ్గర నుంచి, గ్రావెల్ అక్రమ రవాణా, మట్టి అక్రమ రవాణా, ప్రభుత్వ భూములు కబ్జాలు, ప్రవేటు సెటిల్మెంట్లు దాకా శ్రీవారి హస్తం ఉంటున్నట్లు సూళ్లూరుపేట నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారితో సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని,తన సొంత సామాజిక వర్గానికి చెందిన నేతలు అందరిని కలుపుకుని తలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా అవినీతి పనులు చేస్తూ ఎమ్మెల్యే పరువు తీస్తున్నాడు శ్రీవారు. ఆఖరికి అధికారిక వ్యవస్థలను సైతం తన సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి రాసి ఇచ్చాడు శ్రీవారు. అధికారులు మాత్రం పాపం ఉత్సవ విగ్రహాలగా మిగిలి పోతున్నారు. సారు చెబితేనే ఫైల్ కదలాలి లేకుంటే అంతే సంగతులు. శ్రీవారి లీలలు సూళ్లూరుపేట పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి. ఓ ముగ్గురుని వెంట పెట్టుకుని ఆయనకు ఆయనే డబ్బా కొట్టుకుంటున్నాడు శ్రీవారు. ఆ ముగ్గురు లో ఒకరి పై తడ పట్టణంలో తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఏ పని చేయాలన్న శ్రీవారికి ఆ ముగ్గురు సలహాలు సూచనలు తప్పనిసరి. ఆ ముగ్గురు పక్కన లేనిదే శ్రీవారికి నిద్రపట్టదు అంట పాపం. బ్రోకర్ పనులు చేయడం లో ఆ ముగ్గురుకి




ముగ్గురు రే సాటి. ఇలా చెప్పుకుంటూ పోతే శ్రీవారి చరిత్ర చాలానే ఉంది...... రామాయణం అంత చదవడం పాఠకులకు విసుగు వస్తుంది.... షాడో ఎమ్మెల్యే అయినటువంటి శ్రీవారి గురించి మిగతా కథనం పూర్తి వివరాలతో సహ వచ్చే వారం.... మీతీర్పు లో.....

# ఓజిలి మండలంలో వైఎస్సార్‌సీపీ మండల స్థాయి సమావేశం







**ఓజిలి(మీతీర్పు):**
మంగళవారం నాడు, ఓజిలి లో వైస్సార్సీపీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు.ఓజిలి మండలంలో ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య , సూళ్లూరుపేట నియోజకవర్గ పరిశీలకులు బీరదవలు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయడం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ కోసం పనిచేయడం వంటి అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ..
"వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజల కోసం పార్టీ నిరంతరం పోరాడుతోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.
బీరదవలు శ్రీకాంత్ రెడ్డి ,మాట్లాడుతూ..
స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండల, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.
అనంతరం మండల, గ్రామస్థాయిలో పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలకు సంబంధించిన పార్టీ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఓజిలి మండల అధ్యక్షులు పద్దర్తి హరినాథ్ రెడ్డి , రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేశిరెడ్డి మధు రెడ్డి , ఓజిలి మాజీ ఎంపీపీ గడ్డం ఆరుణమ్మ , మౌనిక , ప్రవీణా , ఖాదర్ బాషా , ప్రభాకర్ రాజు , మధు రెడ్డి , తదితర మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ త్రిశూల్'తో నేరాల నిర్మూలనే లక్ష్యం: సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ

**సూళ్లూరుపేట (మీతీర్పు):**



తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట సర్కిల్ పరిధిలోని తడ, సూళ్ళూరుపేట ప్రాంతాలు యువత ఉపాధికి నిలయంగా మారి అనేక ప్రముఖ పరిశ్రమలతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, అయితే అదే సమయంలో రవాణా పెరిగి నిత్యం తీవ్ర రద్దీ ప్రాంతాలుగా మారాయని సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పీ జీ. చెంచుబాబు ఆధ్వర్యంలో 'ఆపరేషన్ త్రిశూల్' (ముప్పేట ప్రజా భద్రతా కార్యక్రమం) నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న అనేక భారీ పరిశ్రమలు కొలువుదీరడం శుభపరిణామమని, పారిశ్రామిక పురోగతికి అనుగుణంగా ప్రజల భద్రత కోసం పోలీసులు ముమ్మర చర్యలు చేపడుతున్నారని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ 'ఆపరేషన్ త్రిశూల్' యొక్క ప్రధానమైన మూడు ముఖ్య లక్ష్యాలైన మాదకద్రవ్యాల నిర్మూలన (వతీశీ ఐతీబస్త్రం), మహిళల భద్రత (ఔశీఎవఅ ఝుటవ్మీ), రహదారి భద్రత (=శ్రీుఐ ఝుటవ్మీ) గురించి వివరించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, స్థానిక యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, మత్తు పదార్థాల అమ్మకాలు లేదా వినియోగంపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.
మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల ఏమాత్రం సహించేది లేదని, మహిళల భద్రతే సమాజ భద్రత అని, ఆపద సమయాల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రమాద రహిత సమాజం దిశగా రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యమని, నిత్యం రద్దీగా ఉండే రహదారులపై సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదని, మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని, మద్యం తాగి వాహనాలు నడిపితే సహించేది లేదని హెచ్చరించారు.
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోకూడదని తెలిపారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలోని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ స్పష్టం చేశారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# గంజాయి మాయలో యువత భవిష్యత్ బలి

- 92.79 కిలోల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్టు
- రెండు కార్లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం.

**గంజాయి అక్రమ రవాణా వెనుక దాగి ఉన్న చీకటి దారులు మరోసారి వెలుగులోకి వచ్చాయి. మత్తు పదార్థాల అక్రమ రవాణాతో కొందరు సొమ్ము చేసుకుంటుంటే.. దాని ప్రభావంతో కుటుంబాలు, యువత భవిష్యత్తు ఛిన్నాభిన్నమయ్యే పరిస్థితి నెలకొంటోంది. ఇలాంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడిన సంఘటన కావలి పట్టణ పరిధిలోని ముసునూరు టోల్ ప్లాజా వద్ద శుక్రవారం చోటు చేసుకుంది.**

**కావలి (మీతీర్పు ):** ఆంధ్ర నుంచి తమిళనాడుకు సరఫరా అవుతున్న గంజాయి కారుల్లో తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, రెండు కారులను స్వాధీన పరుచుకున్న కావలి గ్రామీణ పోలీసులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.
కావలి మండల పరిధిలోని ముసునూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒంగోలు వైపు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న రెండు కార్లను పోలీసులు గుర్తించారు. పోలీసులను గమనించిన వాహనదారులు తప్పించుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వెంబడించి రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. వాటిలో 42 ప్యాకెట్లలో తరలిస్తున్న 92 కిలోల 79 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు.
తహసీల్దార్ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో గంజాయిని తూకం వేయగా ఈ పరిమాణం నిర్ధారణ అయినట్లు గ్రామీణ సీఐ రాజేశ్వరరావు తెలిపారు. గంజాయితో పాటు రెండు కార్లు, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీన పరుసుకున్నారు.


స్వాధీన పరుచుకుని గంజాయి

ఈ కేసులో తమిళనాడుకు చెందిన గోవిందరాజు, విశాఖపట్నానికి చెందిన ముత్యాల సంతోష్‌కుమార్ , బంగారం రవిరాజులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. గోవిందరాజు బెంగళూరుకు చెందిన శ్రీనివాస్‌తో కలిసి గంజాయి వ్యాపారం చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.
గతంలోనూ గోవిందరాజును బెంగళూరు, తమిళనాడు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇటీవల జైలు నుంచి విడుదలైన అనంతరం మళ్లీ గంజాయి రవాణాకు పాల్పడినట్లు చెప్పారు. అన్నవరం నుంచి తమిళనాడుకు గంజాయిని తరలిస్తుండగా సంతోష్‌కుమార్ , బంగారం రవిరాజులతో కలిసి పట్టుబడ్డారని వివరించారు.
ఈ అక్రమ రవాణాలో వాహనాలకు పైలెట్‌గా వ్యవహరించిన సూరజ్, సేటు లు


వివరాలు వెల్లడిస్తున్న సిఐ రాజేశ్వరరావు

పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అన్నవరంలో రమణ అనే వ్యక్తి ద్వారా గంజాయి సేకరిస్తున్నట్లు విచారణలో తేలిందని సీఐ వెల్లడించారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కి తరలిస్తామన్నారు.
మత్తు పదార్థాల రవాణా వల్ల ఒక్క వ్యక్తి మాత్రమే కాదు.. అతనిపై ఆధారపడిన కుటుంబం కూడా ఇబ్బందుల్లో పడుతుంది.
ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు, స్నేహాలు, అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలని, యువత సులభ సంపాదన పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. చాకచక్యంగా కేసులో వ్యవహరించిన ఎస్సైలు తిరుమల రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది ని ఉన్నతాధికారులు అభినందించారు.

# తన రాజకీయ గురువు.. మాగుంట పార్వతమ్మ

**ఆమె సేవలు కావలి చరిత్రలో చిరస్మరణీయం: ఎమ్మెల్యే**


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే,నాయకులు

**కావలి (మీతీర్పు):**
ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి.. వారి కన్నీటిని తుడిచి.. కావలి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేసిన సేవలతో మాగుంట పార్వతమ్మ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తన రాజకీయ గురువు.. మాగుంట పార్వతమ్మ అని ఎమ్మెల్యే డీవీ,కృష్ణారెడ్డి అన్నారు.
కీర్తిశేషులు మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ రెండో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ మన మధ్య లేకపోవడం కావలికి తీరని లోటుఅని ఎమ్మెల్యేగా ఆమె చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అని అన్నారు.
“ఈ రోజు నేను కావలి ఎమ్మెల్యేగా ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం నాకు రాజకీయ భిక్ష పెట్టిన మాగుంట పార్వతమ్మ గారే” అని ఆమెతో తనకున్న అనుబంధాన్ని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు.
దాహార్తి తీర్చిన మహనీయులు
కావలి ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మాగుంట సుబ్బరామిరెడ్డి, పార్వతమ్మ దంపతులు చేసిన కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా గుర్తుచేశారు. ప్రజలకు నీరు అందించడం కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం కాదని.. వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన మానవీయ సేవ అని పేర్కొన్నారు.
పార్వతమ్మ జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలిలోని ట్రంక్ రోడ్డుకు లి‘మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు’లిగా నామకరణం చేసినట్లు తెలిపారు. ఆమె పేరు కావలి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. పార్వతమ్మను స్మరించుకుంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. పదవి ముగిసినా.. ప్రజల కోసం చేసిన సేవకు మాత్రం కాలం ముగింపు ఉండదనే దానికి మాగుంట పార్వతమ్మ జీవితం నిదర్శనంగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉంటా.. ప్రజల కోసం పనిచేస్తా..

**జనసేనలో చేరిన మన్నెమాల సుకుమార్‌రెడ్డి**

**కావలి (మీతీర్పు):** రాజకీయ ప్రయాణంలో ఎదురయ్యే ఒడిదుడుకులు తన సంకల్పాన్ని మార్చలేదని, ఇకపై జనసేన పార్టీ నిబంధనలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఏఎంసీ చైర్మన్, సీనియర్ నాయకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి తెలిపారు.
మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్న ఆయన.. శనివారం కావలి పట్టణంలోని జండాచెట్టు సెంటర్ నుంచి పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ట్రంకురోడ్డులోని దివంగత నేత కొండవీటి మోహన్‌రంగ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


సుకుమార్ రెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ఈ సందర్భంగా సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైకాపాలో పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేశానన్నారు. కొన్ని కారణాలతో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యానని, ఎన్నికల సమయంలో తిరిగి పార్టీలో చేర్చుకుని ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేలా చేశారని, అనంతరం మళ్లీ సస్పెండ్ చేయించిన ఘనత రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో కావలి నియోజకవర్గం వైకాపా నాయకులకే దక్కిందన్నారు. రాజకీయాల్లో పదవులు, పరిస్థితులు మారవచ్చు.. కానీ ప్రజల కోసం పనిచేయాలన్న సంకల్పం మాత్రం మారకూడదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానం, అభివృద్ధి పట్ల ఆయన చేస్తున్న కృషి తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. అందుకే జనసేనలో చేరినట్లు వెల్లడించారు.
ఇకపై పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ, నిబంధనలకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.
పార్టీ మార్పు కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని.. ప్రజలతో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకునే కొత్త బాధ్యతగా భావిస్తున్నానని సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సుకుమార్ రెడ్డి

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు రేణుగుంట విమానాశ్రయం లో స్వాగతం పలుకుతున్న జిల్లా పరిపాలన అధికారి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్, పోలీస్ శాఖ సర్వోన్నత అధికారి సుబ్బారాయుడు**







మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## తెలుగుదనం ఉట్టిపడేలా.. తెలుగు తల్లి పార్క్

**వేగంగా అభివృద్ధి పనులు.. పరిశీలించిన ఎమ్మెల్యే డీవీ.కృష్ణారెడ్డి**



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయకులు అధికారులు

**కావలి (మీతీర్పు):**
తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేలా కావలి ముసునూరులోని తెలుగు తల్లి పార్కులో ఏర్పాటు చేస్తున్న 30 అడుగుల తెలుగు తల్లి విగ్రహం పనులను ఎమ్మెల్యే డీవీ,కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ప్రజలకు ఆహ్లాదం, పిల్లలకు ఆటవిడుపు, వృద్ధులకు ప్రశాంత వాతావరణం కల్పించేలా పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వాకింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, పిల్లల ఆటస్థలం, ఓపెన్ జిమ్, లైటింగ్, లేజర్ షో వంటి సౌకర్యాలతో తెలుగు తల్లి పార్క్ కావలి ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారనుంది. తెలుగు సంస్కృతిని కళ్లముందు నిలిపే ఈ పార్క్ భావితరాలకు మన మూలాలను పరిచయం చేసే వేదికగా నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## భక్తి పరిమళం.. దానగుణం వెలుగు

**కలుగోళ శాంభవి సన్నిధిలో గణేష్ లడ్డూకు ఘనమైన వేలం..**



లడ్డును దక్కించుకున్న చెన్నకేశవులు నాయుడు

**కావలి (మీతీర్పు ):**
కావలి పట్టణంలోని శ్రీ కలుగోళ శాంభవి అమ్మవారి ఆలయంలో గణనాథుని దశాబ్ది ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గణేష్ మహా ప్రసాదం లడ్డూ వేలం భక్తుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది.
వేలం పాటలో కావలి నియోజకవర్గ కాపు నాయకుడు, ప్రముఖ రియల్టర్ వేముల చెన్నకేశవులు నాయుడు రూ.7.20 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. భక్తితో స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించిన ఆయనను నిర్వాహకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి, మేళతాళాల నడుమ లడ్డూను ఆయనకు అప్పగించారు. లడ్డూ వేలం ద్వారా భక్తి, సేవాభావం ఒకే వేదికపై కనిపించడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## మెడలో చైన్..
## మిగిలింది భయం!

**కావలి(మీతీర్పు):** రోడ్డుపై మహిళ ఒంటరిగా బైక్ పై వెళ్తుంటే
వెంటాడి దుండగులు చైన్ లాకెళ్లిన సంఘటన కావలి పట్టణంలోనే వెంగళరావునగర్ ఒంటేరు వరదారెడ్డి పార్క్ వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.
తుఫాన్ నగర్ కు చెందిన సరోజ స్కూటీపై వెళ్తున్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు వెంబడించి చైన్ లాక్కెళ్లినట్లు తెలిసింది.ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన ఆమె అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. దొంగలు లాక్కెళ్లిన గొలుసు రోల్డ్‌గోల్డ్‌దేనని తెలిసింది. ఆభరణం విలువ కంటే.. నడిరోడ్డుపై మహిళను లక్ష్యంగా చేసుకుని దొంగతనానికి పాల్పడటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. చైన్ విలువ కంటే.. భద్రతే ముఖ్యం, నిఘా పెంచితేనే ప్రజలకు ధైర్యం!
సీసీ కెమెరాలు పరిశీలించి నిందితులను గుర్తించడంతో పాటు
రాత్రివేళల్లో పోలీసుల గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## వరి నుంచి ఆయిల్‌పామ్ వైపు .. ప్రతి రెండు నెలలకు ఆదాయం పొందుతున్న రైతు

**పెద్దపల్లి**
సంప్రదాయ వరి సాగు నుంచి ఆయిల్‌పామ్ సాగుకు మారిన శ్రీ వావిలాల రాజేశ్వరి రావు, లోకపేట గ్రామం, ఎలిగేడు మండలం, ప్రస్తుతం ప్రతి రెండు నెలలకు ఒకసారి దిగుబడి ద్వారా ఆదాయం పొందుతూ విజయవంతమైన ఆయిల్‌పామ్ రైతుగా నిలుస్తున్నారు.
గతంలో వరి సాగు చేసిన శ్రీ వావిలాల రాజేశ్వరి రావు, నీటి వినియోగం, సాగు ఖర్చులు మరియు దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని ఆయిల్‌పామ్ సాగును చేపట్టారు. ప్రస్తుతం ఆయన తోట దిగుబడికి రావడంతో ప్రతి సుమారు రెండు నెలలకు ఒకసారి ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ విక్రయించి ఆదాయం పొందుతున్నారు.
ఆయిల్‌పామ్ తోట స్థిరపడిన తరువాత క్రమం తప్పకుండా దిగుబడి పొందే అవకాశం ఉండటం తనకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని ఆయన తెలిపారు. తోట పూర్తిస్థాయి దిగుబడికి వచ్చే వరకు అంతర పంటల ద్వారా కూడా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.

# సుకుమార్ రెడ్డి చేరికపై కావలి జనసేనలో అసంతృప్తి?

**ఎవరిపై పోరాడామో.. వారినే ఇప్పుడు పార్టీలోకి ఆహ్వానిస్తే ప్రజలకు ఏం సమాధానం ?"**



మాట్లాడుతున్న సీనియర్ నాయకులు సిద్దు

**కావలి, (మీతీర్పు) :**
నిన్నటి వరకు రాజకీయంగా వ్యతిరేకించిన వారినే నేడు పార్టీలోకి ఆహ్వానిస్తే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి.. అని
వైసీపీ సీనియర్ నాయకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి జనసేన పార్టీలో చేరడంపై ఆ పార్టీ సీనియర్ నేత సిద్ధు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు ప్రశ్నలు సంధించారు.
"జనసేన పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడిన పార్టీ సైనికుల మాటకు విలువ లేదా..? 2024 ఎన్నికల్లో ఎవరిపై పోరాటం చేశామో.. ఇప్పుడు వారినే పార్టీలోకి ఆహ్వానిస్తే కావలి ప్రజలకు మేమేం సమాధానం చెప్పాలి..?" అని సిద్ధు ప్రశ్నించారు.
గత ప్రభుత్వ హయాంలో "షాడో ఎమ్మెల్యే"గా వ్యవహరించి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని తాము ఆరోపించిన వ్యక్తులకు జనసేనలో చోటు కల్పించడాన్ని తాము సమర్థించబోమని ఆయన స్పష్టం చేశారు. గతంలో తమపై కేసులు పెట్టారని, అరాచకాలు, భూదందాలకు పాల్పడ్డారని తాము ఆరోపిస్తున్న వ్యక్తులను ఇప్పుడు పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తారని ప్రశ్నించారు.
"పార్టీ స్థాపించిన నాటి నుంచి పవన్ కళ్యాణ్ అభిమానిగా, పార్టీ సైనికుడిగా పనిచేసిన మాకు పార్టీలో విలువ లేదా..? మా అభిప్రాయాలకు, మా నిర్ణయాలకు స్థానం లేదా..? క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిలబడిన కార్యకర్తల పరిస్థితి ఏమిటి..?" అంటూ సిద్ధు నిలదీశారు.
అవినీతి, అక్రమాలు, భూ దందాలకు పాల్పడ్డారని తాము ఆరోపిస్తున్న వ్యక్తులకు తాము జై కొట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. భూ దందాలపై ప్రభుత్వ విజిలెన్స్ విచారణ జరుగుతున్న సమయంలోనే వాటి నుంచి తప్పించుకునేందుకే జనసేనలో చేరారనే అనుమానం ఉందని సిద్ధు పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై మన్నెమాల సుకుమార్ రెడ్డి లేదా సంబంధిత వర్గాల స్పందన తెలియాల్సి ఉంది.
రాబోయే రోజుల్లో అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని సిద్ధు తెలిపారు. త్వరలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసి తమ నిర్ణయాన్ని తెలియజేస్తామని వెల్లడించారు.
మొత్తంగా, సుకుమార్ రెడ్డి చేరిక కేవలం ఒక రాజకీయ చేరికగానే మిగులుతుందా..? లేక కావలి జనసేనలో పాత--కొత్త నేతల మధ్య అభిప్రాయ భేదాలకు దారితీస్తుందా..? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్ఠానం ఈ అసంతృప్తిపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# వరదలో మానవత్వం.. ఆపదలో ఆపన్నహస్తం

**బుడమేరు బాధితుల కన్నీళ్లు తుడిచిన సేవలకు కావలి**

**రెడ్‌క్రాస్ చైర్మన్ డి. రవిప్రకాశ్‌కు రాష్ట్రస్థాయి సత్కారం**



రవి ప్రకాష్ ను సన్మానిస్తున్న ప్రముఖులు

**కావలి( మీతీర్పు ):**
వరద నీరు ఇళ్లను ముంచేసింది.. కళ్లముందే జీవితకాలం కూడబెట్టుకున్న ఆస్తులు కొట్టుకుపోయాయి.. కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలకు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అలాంటి ఆపత్కాలంలో "మీకు మేమున్నాం" అంటూ మానవత్వంతో ముందుకు సాగిన సేవా బృందానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది.
బుడమేరు వరదల సమయంలో బాధితులకు విశేష సేవలందించిన కావలి రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ డి. రవిప్రకాశ్‌ను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలకమండలి ఘనంగా సత్కరించింది. ఆదివారం విజయవాడలోని రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో ఆయనకు సత్కారం అందించి అభినందించారు.
ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు బాధితులకు అవసరమైనది కేవలం ఆహారం, మందులు మాత్రమే కాదు.. తమ వెంట ఎవరో ఉన్నారనే ధైర్యం కూడా. ఆ ధైర్యాన్ని కల్పించేలా కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం బుడమేరు వరద బాధితుల వద్దకు చేరుకుంది.
ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులు తలెత్తిన ప్రతీసారీ కావలి రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్ ముందడుగు వేసి తక్షణ సహాయక చర్యలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. బుడమేరు వరదల సమయంలో రవిప్రకాశ్, జిల్లా పాలకమండలి సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం అందించిన సేవలను కొనియాడారు.
వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ముందస్తు వైద్య సేవలు అందించారని తెలిపారు. అంతేకాకుండా 500 మందికి పైగా నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు, సహాయ సామగ్రిని పంపిణీ చేసి కష్టకాలంలో వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు.
ఈ సమావేశంలో ప్రజా సేవలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ సమరం, శ్రీకాకుళం జిల్లా చైర్మన్ జగన్మోహన్‌రావులను సైతం రాష్ట్ర పాలకమండలి ఘనంగా సన్మానించింది.
కార్యక్రమంలో రాష్ట్ర రెడ్‌క్రాస్ ప్రధాన కార్యదర్శి అశ్వనికుమార్ పరిడా, వైస్ చైర్మన్ పి. రామచంద్రరాజు, కోశాధికారి డాక్టర్ పి. శ్రీహరిరావుతో పాటు వివిధ జిల్లాల రెడ్‌క్రాస్ చైర్మన్లు, పాలకమండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్తదానం.. ఓ ప్రాణానికి పునర్జన్మ



మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వైద్యులు

**కావలి (మీతీర్పు ):**
ఒక్క చుక్క రక్తం.. ఓ నిండు ప్రాణానికి పునర్జన్మ నిస్తుందని ఎమ్మెల్యే డివి, కృష్ణారెడ్డి తెలిపారు. కావలి ఏరియా హాస్పిటల్‌లో 'సేవా సంకల్ప అభియాన్' ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డీవీ,కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ విభాగంలో రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.
రక్తదానం చేసిన వారి వద్దకు స్వయంగా వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి అభినందించారు. "మీరు చేస్తున్న రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానంగా మారుతుంది" అంటూ రక్తదాతలను ప్రోత్సహించారు.
రోగుల వద్దకు వెళ్లి.. సమస్యలు తెలుసుకుని
కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. "వైద్యం సక్రమంగా అందుతోందా? సిబ్బంది సేవలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?" అంటూ ఆప్యాయంగా పలకరించారు.
ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వైద్యులు, సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. పేద, సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రి అండగా నిలవాలని సూచించారు.
పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజారోగ్యమే ధ్యేయంగా 'సేవా సంకల్ప అభియాన్' ద్వారా మెగా మెడికల్, రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కావలి ఏరియా హాస్పిటల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఆస్పత్రికి అవసరమైన అధునాతన వసతులు, మౌలిక సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. కావలి ఏరియా హాస్పిటల్‌లో జరిగిన ఈ సేవా కార్యక్రమం వైద్యం, మానవత్వం రెండింటినీ కలిపిన సేవా సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# రైతులకు బకాయిల చెల్లింపులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్

- నవ ఫుడ్ ఫ్యాక్టరీ రైతుల బకాయిల చెల్లింపులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలి
- ఆస్తుల వివరాలను రెండు రోజుల్లో సమర్పించి,
- మూడు నెలల్లో బకాయిల చెల్లింపులు చేసేలా నోటరీ అఫిడవిట్ ఇవ్వాలి
- రైతుల ప్రయోజనాల విషయంలో ఇకపై జాప్యం
- సహించేది లేదు: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి(మీతీర్పు),:**
నవ ఫుడ్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని నవ ఫుడ్ ఫ్యాక్టరీ యజమాని అబ్దుల్ ఆలీ ను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ఇకపై వాయిదా వేయకుండా, నిర్ణీత కాలవ్యవధిలో చెల్లించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వి సి హాల్ నందు యర్రావారిపాలెం నవ ఫుడ్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిల చెల్లింపుల అంశంపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, శ్రీకాళహస్తి ఆర్.డి.ఓ బాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జయ భరత్ రెడ్డి, నవ ఫుడ్ ఫ్యాక్టరీ యజమాని అబ్దుల్ ఆలీ లతో కలసి యర్రావారిపాలెం, చిన్నగొట్టి గల్లు, రొంపిచర్ల తదితర మండలాల రైతులతో బకాయిల చెల్లింపు, ఆస్తుల వివరాలు, చెల్లింపుల గడువు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యర్రావారిపాలెం నందు గల నవ ఫుడ్ ఫ్యాక్టరీకి సంబంధించి గతంలోనే బకాయిల చెల్లింపులకు పలుమార్లు సమయం ఇచ్చినప్పటికీ పూర్తి స్థాయిలో చెల్లింపులు జరగలేదని పేర్కొన్నారు. రైతులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఇకపై స్పష్టమైన గడువుతో కూడిన చెల్లింపు ప్రణాళికను సమర్పించాలని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తాన్ని మరో సీజన్ వరకు వాయిదా వేయడం సాధ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. బకాయిలను ఒకేసారి చెల్లించడం సాధ్యం కాకపోతే, రానున్న రెండు, మూడు విడతల్లో అయినా మూడు నెలలలోపు చెల్లించే విధంగా ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రోత్సాహకాలు (ఇన్సెంటివ్స్) తమ బకాయిల చెల్లింపులతో ముడిపెట్టకుండా, రైతులకు చెల్లించాల్సిన మొత్తాన్ని వారి ఆదీనంలో ఉన్న వనరుల ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.బకాయిల చెల్లింపుల కోసం సంబంధిత సంస్థ యాజమాన్యం తమకు ఉన్న వ్యక్తిగత, సంస్థకు సంబంధించిన లేదా ఇతర ఆస్తుల పూర్తి వివరాలను జాయింట్ కలెక్టర్‌కు రెండు రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆస్తుల వివరాలను ప్రాధాన్యత క్రమంలో పేర్కొంటూ సమర్పించాలని, వాటి ఆధారంగా చెల్లింపుల ప్రణాళికను రూపొందించాలని సూచించారు. బకాయిలను నిర్ణీత మూడు నెలల వ్యవధిలో చెల్లించడంలో విఫలమైతే, సమర్పించిన ఆస్తులపై చట్టపరమైన ప్రక్రియ ద్వారా తదుపరి చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు చెల్లించాల్సిన బకాయిలకు సంబందించిన నోటరీ అఫిడవిట్ సమర్పించాలని , అఫిడవిట్‌లో తమకు ఉన్న ఆస్తుల వివరాలను పొందుపరచడంతో పాటు, నిర్ణీత గడువులో చెల్లింపులు జరగని పక్షంలో చట్టపరమైన నిబంధనల ప్రకారం సంబంధిత ఆస్తులపై రికవరీ చర్యలు చేపట్టి రైతులకు బకాయిలు చెల్లించే విధంగా స్పష్టమైన హామీ ఉండాలని సూచించారు. అఫిడవిట్ ముసాయిదాను సిద్ధం చేసి, రెండు రోజుల్లో సంబంధిత అధికారులకు సమర్పించి, అనంతరం నోటరీ చేయించి ఇవ్వాలని ఆదేశించారు. సమావేశానికి హాజరైన రైతుల వివరాలతో పాటు, ఇతర బకాయిదారుల వివరాలను కూడా సేకరించాలని కలెక్టర్ సూచించారు. రైతు పేరు, గ్రామం, చెల్లించాల్సిన మొత్తం, సంబంధిత ఒప్పంద వివరాలు తదితర సమాచారంతో రైతుల వారీగా, గ్రామాల వారీగా జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ముందుగా అత్యవసరంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు బకాయిల చెల్లింపుపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అయితే మొత్తం బకాయిల చెల్లింపునకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని తెలిపారు.

రైతులు ఇప్పటికే దీర్ఘకాలంగా బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని, కొంతమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బకాయిలపై వడ్డీలు, ఇతర ఆర్థిక భారాలు పెరుగుతున్న నేపథ్యంలో మరింత జాప్యం చేయడం వల్ల రైతులపై అదనపు భారం పడుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పర్యవేక్షిస్తున్నారన్నారు. చట్టపరమైన చర్యలకు దారితీయకుండా సమస్య పరిష్కరించుకోవాలని నవ ఫుడ్ ఫ్యాక్టరీ యజమానికి కలెక్టర్ సూచించారు. మూడు నెలల గడువులో చెల్లింపులు జరగకపోతే, ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న చట్టపరమైన రికవరీ విధానాలను నిబంధనల మేరకు అమలు చేయాల్సి వస్తుందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. రైతులు, సంబంధిత సంస్థ ప్రతినిధి మధ్య పరస్పర అవగాహనతో సమస్య పరిష్కరించుకునే అవకాశం ఉన్నంత వరకు అదే మార్గంలో ముందుకు వెళ్లాలని, అయితే రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా మరింత జాప్యం జరగకూడదని కలెక్టర్ పేర్కొన్నారు.






# జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కొరకు చేపట్టిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి(మీతీర్పు):**
రైల్వే ప్రాజెక్ట్, భూసేకరణ, జాతీయ రహదారులు పనులు సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళికభద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు.




మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ సేకరణ పనుల పై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డి ఆర్ ఓ జి. నరసింహులు లతో కలసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ జనార్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భారత్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మీ, తహశీల్దార్లు, శ్రీ సిటీ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేణిగుంట-గూడూరు వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, తిరుపతి - కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ పనులు జాతీయ రహదారులు, ఏపిఐఐసి సూళ్ళూరుపేట, సత్యవేడు, ఫేజ్ -2 నాయుడుపేట, అపోలో టైర్ లు, దుగ్గరాజు పట్నం పోర్ట్ పనులు, కాళహస్తి గుంట టిటిడి పనులు, శ్రీకాళహస్తికి సంబంధించి జాతీయ రహదారి పనులు, వరదయ్యపాలెం రోడ్డు పనులు పై చర్చించి భూ సేకరణ వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సేకరణ అనంతరం భూ పరిహారాలను త్వరితగతిన పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు.






# బాపట్లలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల(మీతీర్పు):**
బాపట్ల పట్టణ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. పట్టణంలోని 1, 2, 3 వార్డుల పరిధిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు జమ్ములపాలెం రోడ్డు (హోసన్న మందిరం పక్కన) బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ఈ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు ఎక్కడా రాజీ పడకుండా, అధికారుల పర్యవేక్షణలో నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ,మాజీ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,మాజీ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, 1వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ సోముల ప్రసాద్,2వ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ అంకాల శ్రీనివాసరావు,3వ వార్డు ప్రెసిడెంట్ యలవుల వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# జర్నలిజం,మీడియా రంగంలో ఎంతో ఉన్నత స్థానానికి ఎదగాలి..

-జర్నలిస్ట్ శ్యామ్ ను ఘనంగా సన్మానించిన... ఎమ్మార్పీఎస్ మిత్రబృందం



**గోకవరం :**
పత్రిక,ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో జర్నలిస్ట్ శ్యామ్ ఎంతో ఉన్నత స్థానానికి ఎదగాలని, ఎమ్మార్పీఎస్ మిత్ర బృందం అన్నారు, ఆత్మీయ పలకరింపు కలయిక సమావేశం జగజ్జీవన్ హాల్లో జరిగింది. ఈ ఆత్మీయ కలయికలో నాయకులు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన గోకవరం ది ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం లో మిత్రుడు పెరవలి శ్యామల రావు సహాయ కార్యదర్శిగా ఎన్నిక కాబడిన సందర్భంగా శ్యామ్ ను గౌరవప్రదంగా ఆహ్వానిస్తూ ప్రేమతో పుష్పగుచుం అందించి, శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ చీకట్ల వెంకటేష్ ,గున్నూరు లాజర్ , ఎస్ సి, బూత్ కమిటీ లీడర్, చీకట్ల చిట్టిబాబు,ఎం ఆర్ పి ఎస్ మండలం అధ్యక్షులు పెరవలి పండు,ఎం ఆర్ పి ఎస్ మండల యువజన కమిటీ అధ్యక్షులు ఎం. దానియేలు. తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ నాపై ప్రేమతో సన్మానించిన పెద్దలకు మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతా ధన్యవాదములు. తెలియజేశారు.

# రోస్టర్ సవరణ సాధన మహాసభను విజయవంతం చేయండి.



**కోరుట్ల :**
రోస్టర్ సవరణ సాధన మహాసభను విజయవంతం చేయండి అని పోస్టర్ ను మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోస్టర్ విధానంతో మాలలకు ఉద్యోగ ఇతర రిజర్వేషన్ల విషయంలో చాలా అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రోస్టర్ సవరణ చేసి మాలలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రోస్టర్ సవరణ సాధనకై ఈనెల 4న హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని మాలలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రోస్టర్ సవరణ సాధన రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్ భక్తుల రమేష్, తేజ మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్ పండుగ భాను, మాల స్టూడెంట్ జేఏసీ కన్వీనర్ బత్తుల దిలీప్, మాల స్టూడెంట్ జేఏసీ ఓయూ చైర్మన్ దాసరి రవి , నాయకులు ఉయ్యాల శోభన్, బద్ది మురళి, సామల వేణుగోపాల్, బలిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, కాలనీల అభివృద్ధి, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. పలు ప్రాంతాల్లో సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి స్పందిస్తూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిశీలించి, అర్హమైన వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే

# జర్నలిస్టుల సమస్యలపై ఆందోళన తప్పదు

టియుడబ్ల్యూజె కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి







**ఉప్పల్ :**
జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం మల్లాపూర్ లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏమాత్రం చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు వచ్చేలా సంఘం పాటుపడిందని స్పష్టం చేశారు. ఐక్యమత్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అతిపెద్ద సంఘంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం మన సంఘం ఎప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి డి వెంకట్ రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.మల్కయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్ శర్మ, కేసీ మోహన్, పంజాల శ్రీనివాస్ గౌడ్, అక్బర్, ఆదిమూలం శ్రీనివాస్, రంగు మల్లేష్, రమేష్, జిల్లా హెల్త్ కమిటీ కన్వీనర్లు కొలనుపాక చంద్రమౌళి, విజయ్ లు, టీయూడబ్ల్యూజే ఉప్పల్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి సురేష్, ఉపాధ్యక్షులు రుద్రగోని నర్సింగ్, కోశాధికారి వేముల శంకర్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల తిరుపతిరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జ్యోతిర్మయ చారి, ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, నియోజకవర్గంలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ అండర్--19 వాలీబాల్ పోటీల్లో దౌల్తాబాద్ జట్టు విజయం

-24 జట్ల మధ్య హోరాహోరీ పోరు..

-ద్వితీయ స్థానంలో సిద్దిపేట జట్టు



**కోహెడ :**
కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్--19 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో దౌల్తాబాద్ జట్టు విజేతగా నిలిచింది. జిల్లాలోని 24 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన దౌల్తాబాద్ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్‌రెడ్డి విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు,జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన దౌల్తాబాద్ జట్టును నిర్వాహకులు, అధ్యాపకులు అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. సమ్మయ్య, కళాశాల అధ్యాపకులు కోతి యాదగిరి, వడ్డెపల్లి రాజమౌళి, రాజేశ్వర్‌రెడ్డి, కె. అశోక్, వి. నరేష్, ఎ. సీతారామయ్య, వి. వెంకట్‌రెడ్డి, ఎస్. శ్రీనివాస్, కె. రజిత, ఎం. నిరజ, యు. శ్రీనివాస్, సుజాత, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. వివిధ కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మండలాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్.

- రెవెన్యూ రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశం.....
- హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి.....
- విద్యార్థుల మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న కలెక్టర్ అంకిత్......



**అన్నపురెడ్డిపల్లి :**
భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం మండలంలో ఆకస్మికంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు తొలుత మండల పరిధిలోని నర్సాపురం రెవెన్యూ గ్రామంలో రీ సర్వేను పరిశీలించి,సర్వే చేస్తున్న వరి పొలాలు దగ్గరకు నేరుగా వెళ్లి సర్వే పనులు పరిశీలించారు. అదేవిధంగా మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల,గిరిజన గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం భోజనం విద్యార్థులకు పెట్టాలి అని ప్రిన్సిపాల్ కి చూసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపురం రెవెన్యూ గ్రామంలో రీ సర్వే వేగవంతం చేయాలని రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. మండలంలో కలెక్టర్ పర్యటన ఆకస్మికంగా పర్యటించటంతో పలువురు అధికారులు ఎక్కడ ఏమి జరుగుతుందో అని కలెక్టర్ మండలం నుండి వెళ్ళే వరకు అధికారుల గుండెల్లో గుబులు పుట్టాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణ,మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్,సర్వేయర్లు రాజేశ్వరి, గణేష్, జిపిఓ బాలకృష్ణ,రైతులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బన్నె ఏసుబాబు,గణపతి రెడ్డి,అచ్చన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో కొత్త పనులుకు దరఖాస్తు చేసుకోండి....

ఆయా గ్రామ పంచాయతీల చిత్రాన్ని ముగ్గులతో వేసి పనులను గుర్తిస్తున్న వైనం.

అబ్బుగూడెంలో గ్రామాన్ని ముగ్గుతో మ్యాప్ వేసి పనులు గుర్తిస్తున్న దృశ్యం.

**అన్నపురెడ్డిపల్లి :**
విబిజి రామ్ జీ పథకం ద్వారా గ్రామంలో కొత్త పనులుకు దరఖాస్తు చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ సానిక శ్రీనువాసరావు, పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో గ్రామ చిత్రాన్ని ముగ్గులతో వేసి ఎక్కడ ఏమేమి పనులు ఉన్నాయి అని పంచాయతీ కార్య దర్శులతో కలసి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విబిజి రామ్ జీ పథకం ద్వారా అనేక పనులు చేయడం జరుగుతుందని,గ్రామంలో సిమెంట్ రోడ్డు మరమ్మతులు,మట్టి రోడ్డులు,పంట పొలాల్లో కాలవలు మరమ్మత్తులు,నూతన భవనాలు మంజూరు వంటి ఎన్నో పనులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. రాజపురం గ్రామంలో రెండు అంగన్వాడీ భవనాలు నూతనంగా మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన స్థలం ఉందని అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి,పద్మ వారి దృష్టికి తీసుపోయారు. అదేవిధంగా రైస్ మిల్లు సిమెంట్ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని రాజపురం మాజీ ఉప సర్పంచ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీఓ ఇబ్రహీం,ఈసీ యన్, వెంకటేశ్వరరావు,సర్పంచ్లు కురం రాము,నీల,ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కుమార్,ప్రజా ప్రతినిధులు కొత్తూరు వెంకటేశ్వరరావు,గణపతి రెడ్డి,నెరేళ్ల లాలయ్య,అంగన్వాడి టీచర్లు,గ్రామస్థులు చిలుకూరు శ్రీనివాసరెడ్డి,మహంకాళి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# మల్లాపూర్‌లో రూ.1.35 కోట్లతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

**-ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కల్పించడమే లక్ష్యం:ఎమ్మెల్యే బండారి**



**ఉప్పల్ :**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.1.35 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి శంకు స్థాపన చేశారు. మాజీ కార్పొ రేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఆయన అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఎస్వీ నగర్ కాలనీలోని బస్తీ దవాఖాన లేన్‌లో రూ.14.8 లక్షలు, న్యూ భవానీ నగర్, భవానీ నగర్ కాలనీల అంతర్గత రోడ్లకు రూ.34 లక్షలు, న్యూ భవానీ నగర్‌లో శ్రీనివాస కిరాణా షాప్ నుంచి 3-2-63/11/250 వరకు రోడ్డు నిర్మాణానికి రూ.17.8 లక్షలు కేటాయిం చారు.అలాగే న్యూ భవానీ నగర్ అంతర్గత లేన్‌లో సీసీ రోడ్డుకు రూ.21.8 లక్షలు, భవానీ నగర్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణానికి రూ.24.6 లక్షలు, ఎస్వీ నగర్ బస్తీ దవాఖాన లేన్‌లో మరో సీసీ రోడ్డుకు రూ.22.6 లక్షలు మంజూర య్యాయి.ఈ పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో అంతర్గత రహదారులు మెరుగుపడి ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగనున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.సీసీ రోడ్ల పనుల తో కాలనీల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# యానాదుల, దళితుల భూముల జోలికొస్తే ఖబర్దార్ - సిపిఐ



**శ్రీకాళహస్తి రూరల్ 29 :**
మండలం లోని ఎల్లంపల్లి లో గిరిజనుల దళితుల భూములను సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి మించల శివకుమార్ దళితుల గిరిజనుల భూములను పరిశీలించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన డీకేటి భూములపై కొంతమంది అగ్ర కులస్తులు కన్ను పడడంతో హరిజనుల మధ్యలో వారికి వారికే చిచ్చులు పెడుతూ వారి భూములను అగ్రవర్ణాల వారు కొట్టేసే ప్రయత్నం చేయడం తగదు అన్నారు ప్రభుత్వ భూములు అమ్మకూడదు కొనకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలకు తుంగలో తొక్కుతున్న అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలన్నారు, ఈ గ్రామంలో అగ్రవర్ణాల ఒక్క రైతు కుటుంబానికి ప్రభుత్వ భూమి 15 ఎకరాలు ఏవిధంగా వస్తుందన్నారు ఎల్లంపల్లి గ్రామ రెవెన్యూలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను రి సర్వే జరిపిరి గిరిజనులకు, దళితులకు రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలన్నారు, ఎవరైతే అగ్రవర్ణాల వారు ఈ ప్రభుత్వ భూములను కొనుగోలు చేస్తున్నారో వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా స్థానిక ఆర్టీవో ఈ భూమల పైన దృష్టి పెట్టి రి సర్వే చేసి యానాదులకు, దళితులకు న్యాయం చేయాలని కోరారు,

# నేడు సిరిసిల్ల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**-టిపిసిసి అధికార ప్రతినిధి అవేలి దామోదర్ రావు**



**ఉప్పల్ :**
సిరిసిల్లలో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి అవేలి దామోదర్ రావు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా జరిగే ఈ బహిరంగ సభ కు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని దీంతో ప్రజల్లో విశేషమైన ఆదరణ కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిందని చెప్పారు. ఈ నేపథ్యంలో జరిగే ఈ బహిరంగ సభ ప్రతిపక్షాల ను భయపడుతోందని విమర్శించారు. ఈ సభను విజయవంతం చేసి పార్టీ సత్తను చాటాలని కోరారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందని దామోదర్ రావు అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్య క్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. ముఖ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో అమలు చేస్తున్నారని వివరించారు. ఎన్నికల హామీల మేరకు 6 గ్యారంటీల ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నదని తెలిపారు.మహిళా సాధికారత పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించా రని చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ, రైతులకు మేలు జరిగే కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు.పేద విద్యార్థులకు మెరుగైన అవకాశాలు, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ అభివృద్ధి: మౌలిక వసతుల కల్పనకు, ప్రతి ఇంటి అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని వివరించారు.

# పావన పుత్ర ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**-ఉప్పల్ బురుజు వద్ద అంగరంగ వైభవంగా వేడుకలు**





**ఉప్పల్ :**
ఉప్పల్ బురుజు సమీపంలో పావన పుత్ర ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. నిర్వాహకుడు మో త్కూరి శ్రీహిత్ బాబీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మ రణల మధ్య నిమజ్జనానికి తరలించారు. డప్పుల మోత, భక్తుల జై గణేష్ నినాదాలతో ఉప్పల్ బురుజు పరిసరాలు సందడిగా మారా యి. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి వీడ్కో లు పలికారు.నిమజ్జన కార్యక్రమం సంద ర్భంగా నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ముగియడంతో నిర్వాహ కులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం.. తిమ్మాయిపల్లిలో నకిలీ వైద్యుడు అరెస్ట్

- **ఎస్ఓటీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి కీసర పోలీసుల దాడి**
- **క్లినిక్ సీజ్.. కటకటాల్లోకి పత్తిరి తరుణ్**
- **అమాయక ప్రజలను మోసగిస్తే కఠిన చర్యలు: కీసర ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్**



**కీసర :**
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మా యిపల్లి గ్రామంలో ఎలాంటి వైద్య అర్హతలు లేకుండా ఆర్ఎంపీ వైద్యుడిగా చలామణి అవుతూ క్లినిక్ నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసు లు అరెస్ట్ చేశారు. మల్కాజ్‌గిరి ప్రత్యేక కార్యాచరణ బృందం (ఎస్ఓటీ), ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కీసర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కీసర ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం,.. నిర్మల్ జిల్లా కు చెందిన పత్తిరి తరుణ్ ప్రస్తుతం జవహర్‌నగర్‌లో నివాసముంటున్నాడు. గుర్తింపు పొందిన వైద్య అర్హతలు లేకపో యినప్పటికీ తిమ్మాయిపల్లి గ్రామం లో ఆర్ఎంపీ వైద్యుడిగా చలామణి అవు తూ బోర్డు ఏర్పాటు చేసుకుని క్లినిక్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. చికిత్స పేరుతో గ్రామంలోని ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో మంగళవారం ఎస్ఓటీ, వైద్యాధికారులు, కీసర పోలీసులు సం యుక్తంగా క్లినిక్‌పై దాడి చేశారు.

**క్లినిక్ సీజ్.. కేసు నమోదు**

సోదాల్లో ఎలాంటి వైద్య ధ్రువపత్రాలు లేకుండానే కొంతకాలంగా క్లినిక్ నిర్వహి స్తున్నట్లు గుర్తించిన పోలీసులు పత్తిరి తరుణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. క్లినిక్ నుంచి ఔషధాలు, వైద్య పరికరాలను స్వాధీనం చేసుకుని క్లినిక్‌ను సీజ్ చేశారు. నిందితుడిపై కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**కఠిన చర్యలు తప్పవు: సీఐ బిక్కి రమేష్**

అర్హతలు లేని వ్యక్తులు క్లినిక్‌లు నిర్వహి స్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని కీసర ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్ హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సమా చారం అందించాలని ప్రజలకు సూచిం చారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం




## సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రతి రైతు సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

**డిజిటల్ పంటల సర్వే లేక ఏ ఒక్క రైతు**

**కూడా సన్న రకం ధాన్యం బోనస్ కోల్పోకూడదులి**

**రైతులతో సమన్వయంతో క్షేత్రస్థాయిలో**

**సర్వేను పూర్తి చేయాలి**

**డిజిటల్ పంటల సర్వేపై అధికారులతో**

**సమీక్షించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి :
ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతం చేసి, సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల డిజిటల్ పంటల సర్వేపై సంబంధిత అధికారులతో మండల
వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులతో సమీక్షా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న డిజిటల్ పంటల సర్వే పురోగతి, రైతుల సాగు వివరాల ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సెప్టెంబర్ 30లోగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు డిజిటల్ పంటల సర్వే వివరాలు కీలకమని తెలిపారు. డిజిటల్ పంటల సర్వే పూర్తికాకపోవడం వల్ల సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు సంబంధించిన పంట వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో ఏఈఓలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. రైతుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మండలాల వారీగా సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా జాప్యం ఉంటే వెంటనే గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటీర్లను పర్యవేక్షిస్తూ,ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా డిజిటల్ పంటల సర్వేను పూర్తిచేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట టౌన్ ప్లానింగ్ విభాగంలో మాముళ్ళ మత్తు

**సూళ్లూరుపేట పట్టణంలో యధేచ్చగా అక్రమ నిర్మాణాలు**

**కళ్ళ ముందే బఫర్ జోన్లో నిర్మాణాలు జరుగుతున్న**

**పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

**బడా బాబులకు మున్సిపల్ చట్టాలు చుట్టమా**

**సూళ్లూరుపేట టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రపోతున్నారా**

**సూళ్లూరుపేట (మీతీర్పు):**
సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సంబంధించిన శాఖ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అమ్యామ్యాలు పుచ్చుకుని ప్రభుత్వ నియమ నిబంధనలకు నీళ్ళు వదులుతున్నారని సూళ్లూరుపేట పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో పెద్దలకు ఓ న్యాయం పేదలకు మరో న్యాయం అమలు అవుతుందిని ,పెద్దలకు కార్యాలయంలో రెడ్ కర్పూరేట్ పరిచి స్వాగతం పలుకుతున్నారు అధికారులు. పెద్దలకు మున్సిపల్ చట్టాలు చుట్టం లాగా ఉన్నాయని, పెద్దలు బఫర్ జోన్ లో పెద్ద పెద్ద భవనాలను నిర్మిస్తున్న అధికారులు పెద్దల జోలికి వెళ్లకుండా, స్వామి భక్తిని చాటుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సూళ్లూరుపేట మున్సిపల్ పరిధిలో మున్సిపల్ పార్క్ స్థలాలు, మున్సిపాలిటీ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్న అధికారులు కిమ్మకుండా ఉన్నారని ,అక్రమార్కులకు అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని,సూళ్లూరుపేట మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి వున్నట్టా లెన్నట్టా అన్నది టౌన్ ప్లానింగ్ అధికారికే తెలియాలి మరి. సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో కీలక ఉన్నత అధికారి పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. సూళ్లూరుపేట మున్సిపాలిటీ కీలక అధికారి ప్రజలకు సేవా చేయకుండా, రాజకీయ నాయకులు సేవలో తహతహలాడుతుంటారు అని సూళ్లూరుపేట మున్సిపాలిటీ ప్రజలు మండిపడుతున్నారు. తండ్రి స్థానం లో వున్న కీలక అధికారి బిడ్డలను పట్టించుకోకుండా మీ ఇష్టం మీరు ఏమి చేసినా నేను పట్టించుకోను అనే రీతిలో వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కీలక అధికారి పరిపాలన అహ ఓహో అంటూ ఆర్భాటాలు తప్ప, పైనా పటారం లోనా లోటారం లాగా ఉందని సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వ్యాఖ్యానించడం కోస మెరుపు.




Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993